05ATP27_05ATP27.qxd 23-12-2023 PM 10:42 Page 1



# అన్నదాత ఆనందమే దేశ సౌభాగ్యం..!

**- జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం - పట్టణంలో ఉత్సాహంగా కొనసాగిన అన్నదాతల ఆనంద ర్యాలీ - ఉచిత జనరల్, గుండె, కంటి, పంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన - రైతులు, వివిధ రంగాల్లో సేవ చేస్తున్న వారికి అవార్డుల ప్రధానం - పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేతలు, సీఐ, ఎంపీడీఓ, ఏవో, పార్టీల నేతలు**





**పట్టణంలో జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాతల ఆనంద ర్యాలీ, రైతు దినోత్సవంలో వృద్ధ రైతులను సన్మానిస్తున్న దృశ్యాలు**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

అన్నదాత ఆనందమే దేశ సౌభాగ్యమని అందరికీ అన్నం పెట్టే రైతు ఆనందంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో ప్రగతిను సాధిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా॥కె.ఎస్.ఎస్ నాయక్, డా॥రామసుబ్బయ్య, డా॥చంద్రమోహన్, డా॥అశోక్‌కుమార్, యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, ఏవో జి.శుభకర్, ఓంశాంతి ప్రతినిధి పుష్ప అక్క, బీజేపీ ఉరవకొండ అసెంబ్లీ ఇంచార్జ్ కొనకొండ్ల రాజేష్, సీపీఐ సీనియర్ నాయకులు కె.బి.చెన్న రాయుడు తదితరులు అన్నారు. వ్యవసాయంలో శిక్షణ–రైతులకు రక్షణ నినాదంతో ఏర్పాటైన జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రైతు దినోత్సవ ం ఉరవకొండలో ఘనంగా జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డు నుండి డప్పువాయిద్యాల నడుమ విజయవాడకు చెందిన రంగం ప్రజా సాంస్కృతిక వేదిక రాజేష్ బృందంచే వ్యవసాయ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో పట్టణ ప్రధాన వీధుల్లో అన్నదాతల ఆనంద ర్యాలీ కొనసాగింది. అనంతరం స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో రైతు కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకై కిమ్స్ సవేరా ఆసుపత్రిచే జనరల్, గుండె, ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిచే కంటి, సిద్దార్థ డెంటల్ ఆసుపత్రిచే పంటి ఉచిత వైద్య శిబిరాలు కొనసాగగా వందలాదికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వళన అనంతరం రైతులను యువ, వృద్ధ రెండు విభాగాలుగా విభజించి సన్మానించడంతోపాటు వ్యవసాయ ఉత్తమ రైతు, శాస్త్రవేత్త, ఉత్తమ విలేఖరి, ఉత్తమ యూట్యూబ్ ఛానల్, ఉత్తమ వాట్సాప్ అడ్మిన్, వ్యవసాయ ఉత్తమ మాస పత్రికల అవార్డులను ప్రదానంచేసి ఘనంగా సన్మానించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో రైతు విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన, వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన యువ రైతు కుటుంబాలను సన్మానించి భరోసా నింపారు. జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ రైతులు ఎన్నో



**కార్యక్రమంలో మాట్లాడుతున్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్**

కష్టనష్టాలను ఓర్చుకొని ఆరుగాలం శ్రమించి పంటలు పండించి మనందరికీ ఆహారాన్ని అందిస్తున్నారని వ్యవసాయాన్ని, రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. రైతులు గౌరవించి దేవుళ్ళుగా పూజించి ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయం గిట్టుబాటుకాక కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్నారని వాటిని నిలుపుదల చేయడానికి మేమున్నామన్న భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్, జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు రజనికుమారి, మనస్వి, కోమల, లక్ష్మికళ, సురేంద్ర, గోపాల్, రాధమ్మ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు కిట్లను పంపిణీ చేసిన ఎంపిటీసి భూశప్ప

బ్రహ్మసముద్రం డిశంబర్ 23 ప్రభాతవార్త,



కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపిటీసి

మండలంలోని వేపుల పర్తి గ్రామంలో అంగన్‌డి సూపర్‌వైజర్ రామాంజినమ్మ అద్వర్యంలో గర్భవతులకు నెలనెలా ఇస్తున్న కిట్లను ఎంపిటీసి భూశప్ప, వైసీపి నాయకుడు శరణప్ప, పంచాయితీ కార్యదర్శి సత్యమ్మ,తదితరులు గర్బవతులకు అంగన్‌వాడి కార్యకర్తలు నిరవధిక సమ్మెలోవున్నందున గర్బవతులకు అందవల్సిన పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో గర్బవతులకు కిట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు.

## యస్ కొండాపురం సచివాలయంలో సిబ్బంది తీరు మార్చుకోండి -సర్పంచ్ వనిత

బ్రహ్మసముద్రం డిసెంబర్ 23 ప్రభాతవార్త,



సచివాలయంలో ఉద్యోగస్తులులేని దృశ్యం

మండంలోని యస్ కొండాపురం గ్రా సచివాలయ సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే కలెక్టర్ రిపోట్‌చేస్తానని సర్పంచ్ మల్లేల వనిత అన్నారు. సచివాలయ సిబ్బంది అడిందేఆట పాడిందేపాట అన్న చందాగా వున్నారని సచివాలయానికి రాకుండా విధులకు దుమ్మాకొడుతున్నారని మండిపడ్డారు.శనివారం సచివాలయంలో ఒక్క ఉద్యోగితప్పా ఎవరూ లేరని అన్నారు గత కొన్ని రోజులుగా సిబ్బంది విధులకు హాజరుకాకుండా ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారని అన్నారు.గతంలో పద్దతి మార్చుకోకపోతే చర్యలు తీసుకొంటామని చెప్పినా అధికారులు మారలేదని ఈ విషయంపై కలెక్టర్‌కు రిపోట్ చేస్తానని అన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీరంగనాథస్వామి వైకుంఠ ఏకాదశి

బ్రహ్మసముద్రం డిశంబర్ 23 ప్రభాతవార్త,

మండలంలోని వేపులపర్తి గ్రామంలో వెలసిన ఉత్తరద్వార శ్రీ లక్ష్మీరంగనాథస్వామి వారి వైకుంఠ ఏకాదశికి గ్రామ పెద్దలు అలయ దర్మకర్తలు శ్రీలక్ష్మీరంగనాథస్వామికి ప్రత్యేక అలంకరణలతో స్వామివారిని ముస్తాభుచేసి ప్రత్యేక పూజలతో శ్రీలక్ష్మీరంగనాథస్వామి వారిని అలంకరించి భక్తాదులకు ప్రత్యేక దర్శన ంతో స్వామివారిని భక్తాదులు దర్శించుకొన్నారు

## ఆకట్టుకొంటున్న సింగిల్ పేజీ తెలుగు 2023 క్యాలెండర్..!

**-రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు బండారు నారాయణస్వామి**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



బండారు నారాయణస్వామి




సింగల్ పేజీ 2024 తెలుగు వార్షిక క్యాలెండర్ దృశ్యం

వివిధ సంస్కృతులలో వివిధ రకాలైన క్యాలెండర్లు అందుబాటులో ఉన్నప్పటికీ ఒక ప్రధానోపాధ్యాయుడు వినూత్న ఆలోచనతో తయారు చేసిన సింగిల్ పేజీ 2024 వార్షిక క్యాలెండర్ అందరినీ ఆకట్టుకొంటోంది. ఉరవకొండ పట్టణానికి చెందిన ప్రస్తుతం విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలోని ఎంపీపీఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బండారు నారాయణస్వామి తన వినూత్న ఆలోచనలతో పోస్టుకార్డు సైజులో తెలుగు అక్షరాలతో సింగిల్ పేజీ క్యాలెండర్‌ను రూపొందించి అందరి అభినందనలు అందుకొంటున్నారు. ఈ క్యాలెండర్‌లో నెలలు, తేదీల పట్టికను 12 భాగాలుగా విభజించి అందులో నెలలకు 7 కాలంలను కేటాయించి వాటికి ఎదురుగా తేదీలను పొందుపరుచడం విశేషం. పట్టికలోని మొదటి కాలంలో జనవరి, ఏప్రిల్, జూలై నెలలను, రెండవ కాలంలో అక్టోబర్ నెలను, మూడవ కాలంలో మే నెలను, నాలుగవ కాలంలో ఫిబ్రవరి, ఆగస్టు నెలలను, ఐదవ కాలంలో మార్చి, నవంబర్ నెలలను, ఆరవ కాలంలో జూన్ నెలను, ఏడవ కాలంలో సెప్టెంబర్, డిసెంబర్ నెలను విభజించి అందరికీ అర్థమయ్యే సులభమైన పద్దతిలో క్యాలెండర్‌ను తయారు చేశారు. ఈ సందర్బంగా బండారు నారాయణస్వామి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ తరహాలో సింగిల్ పేజీ క్యాలెండర్‌ను తయారు చేయడం తనకు హాబీ అని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినం

**-వైష్టవాలయాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఉత్తర ద్వార దర్శనాలు**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి బారులుతీరిన భక్తులు



**ప్రత్యేకాలంకరణలో శ్రీకృష్ణుని మూలవిరాట్**

శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినం శనివారం భక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా వివిధ వైష్టవాలయాలతోపాటు ఇతర ఆలయాల్లోనూ భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. పట్టణంలోని స్థానిక 10వ వార్డు భద్రప్ప బావివద్దగల లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున 5 గంటల నుండే ఉత్తర వైకుంఠ ద్వారా దర్శన కార్యక్రమం కొనసాగింది. . స్థానిక బ్రాహ్మణ వీధిలోని పాండురంగస్వామి, జాతీయ రహదారికి పక్కనగల శ్రీకృష్ణుని ఆలయాలకు తెల్లవారుజాము నుండే భక్తుల తాకిడి అధికంగా కనిపించగా రాత్రి వరకు రద్దీ కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివార్లను దర్శించుకోవడానికి వందలాది మంది భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండటం కనిపించింది. మధ్యాన్నం ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

## శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**-వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించిన విద్యార్థులు**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



**శాంతినికేతన్ పాఠశాలలో జరిగిన రైతు దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు**

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల శాంతినికేతన్ పాఠశాలలో శనివారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ పామిడి సలీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు రైతుల వేషధారణలో వ్యవసాయానికి ఉపయోపడే పనిముట్లను ప్రదర్శించగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్బంగా కరస్పాండెంట్ పామిడి సలీమ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వ్యవసాయమనేది ఒక వృత్తి కాదని మన సంస్కృతని అందరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నందిని, ఉపాధ్యాయులు ఉస్మాన్, శశి, సుమ, జయ తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఆర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**-ఆకట్టుకున్న క్రీస్తు పుట్టుకను తెలియజేసే వేదిక, పాటలు, వేషధారణలు**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఏవీఆర్ పాఠశాలలో జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల దృశ్యం

పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం క్రిస్మస్ పండుగ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చర్చి ఫాస్టర్ ఉపేంద్ర హాజరుకాగా పాఠశాల ఆవరణంలో క్రీస్తు పుట్టుకను తెలియజేసేలా ఏర్పాటుచేసిన పశువులపాక, పాటలు,శాంతాక్లాజ్ వేషధారులు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్బంగా విద్యార్థులకు ఫాస్టర్ క్రీస్తు పుట్టుక, శిలువపై గడిపిన రోజులు, సూక్తులను వివరించారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - ఎంపిడిఓ రామారావు

గుడిబండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



**కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని యువకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి నారాయణప్ప, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ నివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాభవాని

**-వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు**



**శ్రీకృష్ణుని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గా భవాని అమ్మవారు**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక దుర్గా భవాని ఆలయంలో శనివారం అమ్మవారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీకృష్ణుని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాతఃకాలంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించగా వందలాది మంది భక్తులు అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందజేసింది.

## క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్ల పంపిణీ

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్లను అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 14 మంది క్షయ వ్యాధిగ్రస్థులకు వైద్యులు డాక్టర్ వెంకటేష్ నాయక్ పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా సరఫరా చేసిన రాగిపిండి, కందిబేడలు, వేరుశెనగ విత్తనాలు, వంట నూనెతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ క్షర వ్యాధిగ్రస్థులు నిత్యం మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, మద్యపానం, ధుమపానం లాంటి వాటికి, అధిక కారం, మసాలాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, ఎస్టీఎల్ఎస్ కుళ్లాయమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్బంగా 500 మంది పేద మహిళలకు చీరల పంపిణీ

**-హాజరైన యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ -మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోలక బాలరామాంజినేయులు ఆధ్వర్యంలో కార్యక్రమం**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



**చీరలను పంపిణీ చేస్తున్న యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, తదితరులు**

క్రిస్మస్ పండుగ సందర్బంగా పట్టణ ప్రాంతానికి చెందిన 500 పేద మహిళలకు మాల మహానాడు ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ ఆవరణంలో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి అప్‌గ్రేడ్ సీఐ యం.తిమ్మయ్య, ఎంపీడీఓ యండి.అమృత్‌రాజ్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కె.పుష్పాంజలి, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు యం.రాజు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరుకాగా చీరల పంపిణీ నిర్వాహకులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోలక బాల రామాంజినేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మోలక బాలరామాంజినేయులు వందలాది మహిళలను చీరలు పంపిణీ చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురికి స్పూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మనకు చేతనైనంత మేర తోటి వారికి సాయం చేయడాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దాత మోలక బాలరామాంజినేయులు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జి.వన్నూరు సాబ్, మాల మహానాడు యూత్ క్రిష్ణ, మోహన్, తేజ, చాముండి, హరి, అజిత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలపట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

**-సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమగుట్ట నాగేంద్రకుమార్**

**-చెవిలో పూలు పెట్టుకొని ఒంటి కాలిపై అంగన్‌వాడీల నిరసన**

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త



సీఐటీయూ నాయకులతో కలిసి చెవిలో పూలు పెట్టుకొని ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సమస్యలపట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు సోమగుట్ట నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్లతో అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె ఉరవకొండలో శనివారం 12వ రోజు కొనసాగగా సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. అంగన్‌వాడీలతో కలిసి చెవిలో పూలు పెట్టుపెట్టుకొని ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా సోమగుట్ట నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం పెంచుతామని గతంలో జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని దాన్ని అమలు చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలనేని ప్రధాన డిమాండ్లన్నారు. వీటితోపాటు కేంద్రంతో ముడిపడిన కనీస వేతనం 26వేల రూపాయలు, అందరికీ పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించవలసినదిపోయి చర్చలకు రమ్మని పిలిచి బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. శిశు సంక్షేమశాఖ మంత్రి అవగాహన రాహిత్యంతో మాట్లాడటం సరైంది కాదన్నారు. అంతటి ఆగకుండా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టించి బయటి వారితో అక్కడ పనులు చేయించడానికి పూనుకోవడం, బెదిరింపులకు పాలపడటంతో అంగన్‌వాడీలు, సాధారణ ప్రజలు ఈ చర్యలను వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేందుకు చర్యలు చేపట్టాలని లేకుంటే జగన్ ప్రభుత్వం ప్రజా కోర్టులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ అసోసియేషన్ నాయకులు రంగమ్మ, వరలక్ష్మి, ధనలక్ష్మి, జ్యోతి, శ్వేతనాగు, రైతు సంఘం నాయకులు బి.జ్ఞానమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## 26న హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి లక్ష దీపోత్సవ మరియు పూల రథోత్సవం

అమరాపురం.డిసెంబర్ 23,ప్రభాతవార్త:

మండల సరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరుసిద్ధేశ్వర స్వామి దేవాలయంనందు ఈ నెల 26న తేది మార్గశిర పౌర్ణమి సందర్బంగా లక్ష దీపోత్సవం,పూల రథోత్సవవేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.మంజునాథ్,దేవాదాయ శాఖ ఈఓ నాగేంద్ర ప్రసాద్ రావులు తెలిపారు.ఈ సందర్బంగా తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవా మరియు అభిషేకం విశేష పూజలు నిర్వహించబడునని తెలిపారు.రాత్రికి లక్షదీపోత్సం మరియు పూల రథోత్సవ వేడుకల సందర్బంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించబడునని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రంలో ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆగని అంగన్వాడీల సమ్మె....

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:



**సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకులు...**

అంగన్వాడీల వర్కర్లు, హెల్పర్లు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన నిరవదిక సమ్మె దీక్ష శనివారం నాటికి 12వ రోజుకు ఉధృతంగా చేరుకుంది. వేతనాలు పెంచకుండా ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దీరని అన్యాయం చేశారని శనివారం అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరవదిక సమ్మె చేపట్టారు. ప్రభుత్వం మా డిమాండ్లు నెరవేర్చేదాక మా సమ్మె ఆగదని వారు పేర్కొన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా మాదిగ దండోరా మద్దత్తు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్య పరిష్కారం కోసం నిరవదిక సమ్మె చేస్తుంటే సెంటర్ల తాళ్లాలు పగులగొట్టే చర్యలు ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు తెలిపారు. 2019ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి ఇప్పుట్టికి నాలుగున్నర సంవత్సరాలైనా ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోర నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిలాడిన వైష్టవ క్షేత్రం....

రాయదుర్గం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:



**ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీనివాసుడు...**

శనివారం వైకుంఠ ఏకాదశి సందర్బంగా వైష్టవ క్షేత్రాలన్ని పట్టణంలో భక్తులతో కిటకిటలాడియి. ఈ సందర్బంగా పట్టణంలో అతిపూరాతన మైన శ్రీ వెంకటరమణస్వామి దేవాలయంలో, లక్ష్మినారాయణస్వామి, పాండురంగస్వామి, సత్యనారాయణదేవాలయం తదితర ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఉదయాన్నే స్వామివార్లకు సుప్రబాతసేవ, గంగపూజ, కుంకుమార్చన, సహస్త్రనామాలు, పుష్పఅలంకరణ, వస్త్రఅలంకరణ, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు చేపట్టారు. అనంతరం తెల్లవారు మూడు గంటల నుండే ఆయా ఆలయాల్లో స్వామివార్తను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన వైకుంట ద్వారంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం ద్వారం గుండా బయటికి వచ్చారు. ఉదయం నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లో పోటెత్తారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు తీర్థ ప్రసాదాలను అందించారు.

## వైకుంఠ ఏకాదశి పురస్కరించుకోని దేవాలయాలలో భక్తులతో భారి రద్దీ



**ఎత్తర ద్వారం వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం**

గోరంట్ల,డిసెంబర్ 23,ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకోని మండల పరిధిలోని పుట్టగుండ్లపల్లి పంచాయతీ గుంతపల్లి వద్ద వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలతో పాటు ఉత్తర ద్వారం వద్దా భారి సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించి,సర్పంచ్ నరిసిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు.అదేవిధంగా పట్టణంలో చౌడేశ్వరి దేవాలయం,బూడిదడడ్డపల్లి శిరిడి సాయి దేవాలయాలలో వారి సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా వెంకటేశ్వరుని సన్నిధిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

అమరాపురం.డిసెంబర్ 23,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వెలసిన శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం వైకుంఠ ఏకాదశి సందర్బంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తెల్లవారుజాము నుండి విశేష పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్బంగా భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా విచ్చేసిన భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని అందజేశారు.ఈ రోజు ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్తపుణ్యపరంపరలు చూకూరుతాయని భక్తుల విశ్వాసం అందుకే తెల్లవారుజామునే స్వామి వారిని దర్శనార్థం ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు.అదేవిధంగా మండల పరిధిలోని పేలుబంగ శ్రీ లక్ష్మిరంగనాథ స్వామి దేవాలయంలో కూడా వైభవంగా ముక్కోటి ఏకాదశి సందర్బంగా విశేష పూజా కార్యక్రమాలను ఆలయఅర్చకులు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి

తాడిమర్రి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



**పుష్పాలంకరణలో చెన్నకేశవ స్వామి**



**ఉత్తర ద్వారంలో ఏర్పాటు చేసిన వాసవి మాత**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిమర్రి మండలంలో పలు దేవాలయాల్లో ఏకాదశి పర్వదినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిమర్రిలోని శ్రీ లక్ష్మితారక చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు జయరామయ్యస్వామి, సంతోష్‌శర్మ ఇరువురు స్వామివారికి ఐదు రకాల అభిషేకాలు నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం పూజలు నిర్వహించారు. పంచ హారతులతను స్వామివారికి నిర్వహించారు. ఉత్తర ద్వారంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆసనంలో స్వామివారిని ఉంచి భక్తులకు ఉత్తర ద్వార ప్రవేశాన్ని కల్పించారు. ఈ సందర్భంగా భక్తులందరు స్వామివారికి ఫల, పుష్పాలు, టెంకాయలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కుమ్మర వీధిలోని లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని ఏకపాదంపల్లి, లక్ష్మినరసింహస్వామి ఆలయంలోనూ తాడిమర్రిలోని కన్యకాపరమేశ్వరస్వామి ఆలయంలోనూ ఉత్తర ద్వార ప్రవేశాన్ని భక్తులకు కల్పించారు. నిడిగల్లు పత్రపల్లి, రామాపురం, పెన్నదరి తదితర గ్రామాల్లోని రామాలయం, ఆంజినేయస్వామి ఆలయాల్లోనూ భక్తులు పూజలు నిర్వహించారు.

# రీ సర్వేను పక్కాగా చేపట్టాలి

**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పెనుకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని భువన విజయం సమావేశ భవనంలో జిల్లాలోని మూడవ విడత రీ సర్వే అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



కార్యక్రమానికి హాజరైన అధికారులు

ఈసమావేశంలో ల్యాండ్‌సర్వేసహాయ సంచాలకులు రామకృష్ణ, సర్వేసిబ్బంది, మండలసర్వేయర్లు తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా గ్రామాలలో రైతులకు సంబంధించిన హద్దులుచూపించి రాళ్లను పాతించాలని ఆదేశించారు. సర్వే టీం(గ్రౌండ్ టూ థింగ్ గ్రౌండ్ వాల్యూయేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకే చేపట్టాలని రీసర్వే పనులను పక్కాగా చేయకపోతే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. రోజుకి 75 ఎకరాల నుంచి 80 ఎకరాల వరకు రీసర్వే కార్యక్రమం వేగవంతం చేయాల ని సర్వేలను ఆదేశించారు. రీసర్వే సక్రమంగా జరిగితే భూ సమస్యలు రావని తెలిపారు. 121 గ్రామాలలో రీసర్వే చేయాలని తెలిపారు. సర్వేర్ల కథలు చెప్పకండి జాగ్రత్తగా మీవిధులను నిర్వర్తించాలని హెచ్చరించారు. రీసర్వేలో కదిరి డివిజన్‌చాలా వెనుకబడి ఉందని ఇతర మండలాల నుంచి సర్వేర్లు తెప్పించుకుని రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి సర్వేరు ప్రతి ఒక్క సర్వే నెంబర్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సికెపల్లి, కఒత్తచెరువు, బుక్కపట్నం, తనకల్లు, ఆమడగూరు, ఓడిసి మండలాలు రీ సర్వేల్లో చాలా వెనుకబడి ఉన్నాయని తెలిపారు. త్వరలో జరిగే సమావేశానికి సమగ్ర రీ సర్వే నివేదికలను అందజేయాలని సర్వేర్ సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మ ండలాల సర్వేర్లు, బృందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు గదులను పరిశీలించారు.

## అటవీ శాఖ కార్యాలయంలో సినిమా షూటింగ్

**పెనుకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



పోలీస్‌స్టేషన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న దృశ్యం

పెనుకొండ అటవీ శాఖ కార్యాలయంలో శనివారం సినిమా షూటింగ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి ఓ సన్నివేశాన్ని తెరకెక్కించారు. ఏఆర్ టూరిజం టాకీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమా పోలీసులు గ్యాంగ్ స్టార్ మధ్య జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా సినిమా తీస్తున్నట్లు డైరెక్టర్ సునీల్‌రెడ్డి తెలిపారు. తమిళ హీరో వెట్రీ, అర్థనా భిన్నలు హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారని ఆయన తెలిపారు. పెనుకొండలోని ముఖ్య ప్రదేశాల్లో ఒక్కరోజు షూటింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సినిమా షూటింగ్ తిలకించడానికి ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**పావగడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



వెంకటేశ్వర స్వామికిప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పావగడ తాలూ కాలోని చిన్న తిరుపతిగా పేరుగాంచిన కృష్ణాపురం గ్రామంలో శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. తాలూకాలోని అన్ని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్ఐ పరీక్షలో సత్తా చాటిన రైతు బిడ్డ

**అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



మంజుళ

మండల పరిధిలోని కురుసాంగనపల్లి గ్రామానికి చెందిన రైతు నాగరాజు ముద్దుబిడ్డ మంజుళ గ్రామీణ ప్రాంతంలో చదువుకుని అహర్నిశలు కష్టపడి రోజుకు 15 గంటలు కసరత్తు చేయడం మూలంగా మొదటి సారిగానే ఎస్సై రిక్రూట్‌మెంట్‌లో పరీక్షలో సత్తా చాటి మంచి మార్కులు సాధించి ఎస్సైగా ఎంపికైనంది. గ్రామీణ ప్రాంతం నుంచి రైతు బిడ్డ అయిన మంజుళ నగర విద్యార్థులతోపాటువడి మొదటి పరీక్షలోనే ఎస్సైగా ఎంపిక కావడం పట్ల మండలంలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి నాగరాజు సర్పంచుగా కూడా గతంలో పని చేశారు. నాగరుమంజుళ ఎస్సై పరీక్షలో ప్రతిభ చాటడంతో గ్రామస్తులు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆణిముత్యాలు ఉంటాయని, పరీక్షల ద్వారా సత్తా చాటడంతో వెలుగులోకి వచ్చింది.

## అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు వృద్ధి కార్యక్రమం

**- స్వామి అక్షింతలను, చిత్రపటాలను ఊరేగించిన భక్తులు**

**అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



అక్షింతల వృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను రాముల వారి చిత్రపటాలను అగళి పుర వీధుల గుండా భక్తులు ఊరేగించారు. అగళి మండలంలోని 13 పంచాయితీలకు జనవరి 1 నుంచి అక్షింతలు, రాముల వారి ఫోటలతోపాటు కరపత్రం, ఆహ్వాన పత్రికల పంపిణీ నిర్వహిస్తామన్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రామమందిరం ముందు మంత్రాలు చదువుతూ అక్షింతల వృద్ధి కార్యక్రమాన్ని వైశ్య మ హిళలు కలిసి ఘనంగా నిర్వహించారు. వృద్ధి కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. దత్తాత్రేయ మందిరం నుంచి ఊ రేగింపు కార్యక్రమం నిర్వహించారు. జనవరి 22వ తేదిన అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం కూడా అందజేస్తున్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**అగళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



రంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని అగళి మండలంలో భక్తులు వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. అగళి రంగనాథస్వామి మూల విరాట్‌లను వివిధ రకాలుగా అలంకరించడంతో పాటు ఉత్తర ద్వారా ద్వారా ఉత్సవ విగ్రహాలను అలంకరించారు. ఉత్తర దా ్వరం ద్వారా స్వామిని దర్శించుకుంటే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం అదే విధంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వేంకటేశ్వస్వామి మూల విరాట్‌తోపాటు కన్యకా పరమేశ్వరి అమ్మవారు, సీతారామాంజినేయ స్వాములను రంగురంగు పూలతో అలంకరించారు. వేకువ జామునుంచే అంతా సిద్ధం చేసుకుని రంగనాథస్వామి మిగతా ఆలయాలను మామిడి, అరటి తోరణాలతో అలంకరించారు. అభిషేకాలు, మంగళహారతి అనంతరం ప్రసాదాన్ని వితరణ చేశారు. వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారంలో అలంకరించారు. ఆ ద్వారం ద్వారా సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశ రోజు నడిచారని, ఆద్వారంలో నడిస్తే అన్ని శుభాలే జరుగుతాయని ఐశ్వర్యం సిద్దిస్తుందని భక్తుల అంచలంచల విశ్వాసం.

## కసాపురానికి హనుమాన్ మాలదారుల పాదయాత్ర

**-భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఇరుముడి కార్యక్రమం**

**ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



పాదయాత్రగా కసాపురం బయలుదేరిన హనుమాన్ మాలదారులు

హనుమాన్ మాలదారులు శనివారం కసాపురానికి పాదయాత్రగా తరలివెళ్లారు. పట్టణంలోని పాత బళ్లారి రోడ్డులోగల పార్కు ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమం కొనసాగగా మాలదారులు దాదాపు 30 మంది ఆంజినేయస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామివారి మాలధరించి కసాపురంకు పాదయాత్ర చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కసాపురంలో నెట్టికంటి ఆంజినేయస్వామిను దర్శించుకొని స్వామి వారికి ఇరుముడిసమర్పించడం జరుగుతుందని వారువివరించారు. మాలదారులవెంట వారి కుటుంబ సభ్యులు, భక్తులు పాతయాత్ర చేపట్టడం విశేషం.

## ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' అవగాహన ర్యాలీ

**- 26 నుండి ప్రారంభం కానున్న క్రీడా పోటీలు**

**ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



ఆడుదాం ఆంధ్ర అవగాహన ర్యాలీ దృశ్యం

యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసి వారిని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' అవగాహన ర్యాలీ శనివారం ఉరవకొండ పట్టణంలో ఉత్సాహంగా కొనసాగింది. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడకారులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు ఆడుదాం ఆంధ్ర ఫ్లెక్సీను ప్రదర్శిస్తూ క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్ అంశాల్లో పోటీలు కొనసాగుతాయన్నారు. ఈ పోటీలు, సచివాలయం మోదలు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు జరుగుతాయని ఇందులో 15 సంవత్సరాల వయసు పైబడివారు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు నియోజవర్గస్థాయిలో ఒక్కో క్రీడాంశానికి మోదటి బహుమతి 35వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15వేల రూపాయలు, తృతీయ బహుమతి 5వేల రూపాయలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, పీఏసీఎస్ చైర్మెన్ వడ్ల షేక్షావలి, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పీడీ మారుతీప్రసాద్, నాయకులు వడ్ల సలీమ్, పామిడి నూర్, బెలగల్ షమ్ము, జోగి భీమన్న, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి

**-ఉత్తరద్వార దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు**

**-శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణ, పూజలు, అర్చనలు**

**ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త**



పెన్నహోబిళంలో ఉత్తరద్వారంవద్ద స్వామివార్లను దర్శించుకొంటున్న భక్తులు



ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులు



లక్ష్మీనరసింహుని పల్లకీ ఉత్సవం దృశ్యం

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేయగా అక్కడ ఏర్పాటు చేసిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు దర్శించుకున్న అనంతరం గర్భగుడిలో ప్రత్యేకమైన పూలతో విశేషాలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు అనుమతివ్వగా సాయంత్రం వరకు భక్తుల రదీ కనిపించింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెన్నహోబిళం అవుట్‌పోస్టు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ కె.విజయ్‌కుమార్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**కొత్తచెరువు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఇళ్ళవెంకటంపల్లిలో చెన్నకేశవ స్వామి దేవాలయం, పాతదేవరపల్లి చెన్నకేశవస్వామి ఆలయం, కొత్తచెరువులో వెంకటేశ్వర స్వామి ఆలయం, మైలసముద్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయం తదితర ఆలయాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర (వైకుంఠ) ద్వారం ద్వారా భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. స్వామి వారిని భక్తులు ప్రత్యేకంగా దర్శించుకొని పెద్ద ఎత్తున పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నకేశవ పురం ఆలయంలో కల్యాణోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమెరికా చెన్నారెడ్డి, ఉష దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**గుత్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట ప్రాంతంలో వెలసిన పురాతన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తులు ఉత్తరద్వారం దర్శనానికి పోటెత్తారు. భక్తుల సౌకర్యార్థం మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ భక్తుల సౌకర్యార్థం ఆలయం వరకు లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు వన్నెదొడ్డి సర్పంచు లక్ష్మీదేవి, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, పంచాయతీ రాజ్ జిల్లా కార్యదర్శి వెంకటరాముడు, షఫి, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా తొండపాడు శ్రీబొలికొండ రంగనాథస్వామి ఆలయంలో భక్తులు ఉత్తరద్వారంగుండా వెళ్లి శ్రీరంగనాథస్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీగౌతమేశ్వరాలయం,శ్రీషిరిడిసాయిఆలయం, నగరేశ్వర దేవస్థానాల్లో భక్తల సౌకర్యార్థం ఉత్తరద్వారం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎస్ఐ నబిరసూల్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 12వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల ఆందోళన

**గుత్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



అంగన్‌వాడీలు ధర్నా చేస్తున్న దృశ్యం

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో 12వ రోజు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా వారు శిబిరంలో చెవులు మూసుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కళ్లబొల్లి మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని విరమించమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వానికి కనబడదు, విడపడదు, తగు రీతిన బుద్దిచెప్పాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిర్మల, మల్లేష్, రమేష్, రామకృష్ణ, నాగరాజు, సూర్యనారాయణ, పార్వతి, కళ్యాణి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం 17వ సామాజిక తనిఖీ

**రొద్దం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



ప్రజా వేదికలో వివరాలు తెలియజేస్తున్న డిఆర్పిలు

మండలంలోని 19వ గ్రామ పంచాయితీలలో జరిగిన 11 కోట్ల 81 లక్షల 04 వేల రూపాయల ఖర్చుతో జరిగిన ఉపాధిహామీ పనులకు సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో రికవరీ 56,400 ఆదేశించారు. అందుకు సంబంధించిన ప్రజా వేదిక ఎంపిడిఓ ఆఫీసు ప్రాంగణములో పి.చంద్రశేఖర్, మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పథక సంచాలకులు విజయేంద్ర ప్రసాద్, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఎపిడి లక్ష్మీనారాయణ, ఎస్ఆర్‌పి కాంతయ్య, ఎపిఓ హారున్ రషీద్, ఉపాధి సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం హాజరయ్యారు.

## శ్రీ భక్త కనకదాసు విగ్రహప్రతిష్టాపన కొరకు భూమి పూజ

**రొద్దం, డిసెంబర్ 23 ప్రభాతవార్త**



కనకదాసు జయంతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న సామకోటి ఆదినారాయణ కెటి.శ్రీధర్

మండలంలోని కంచి సముద్రం గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమిపూజ మహోత్సవ కార్యక్రమం కురుబ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురవయ్యల ఆటలతో ఆడపడుచులు జ్యోతులతో అంగరంగ వైభోగంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కేసాని ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ భక్తకనకదాసు విగ్రహ ఆవిష్కరణ భూమి పూజ కార్యక్రమం శనివారం శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ భూమి పూజ మహోత్సవ కార్యక్రమం పెనుకొండ, రొద్దం మండలం కంచి సముద్రంలో కురుబ బాంధవులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న ఆగరాజు తదితరులు రొద్దం మండల కంచి సముద్రం కురుబ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**మడకశిర డిసెంబర్ 23 ప్రభాతవార్త;**



ప్రత్యేక పూజలు చేయిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

పట్టణ పరిధిలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు విశేష పూజలను జరిపారు. ధనుర్మాసం శుక్లపక్షంలో వచ్చే ఈ వైకుంఠ ఏకాదశి రోజున మూడు కోట్ల మంది దేవతలు భూలోకానికి వచ్చి శ్రీమహా విష్ణువును పూజిస్తారని అందుకే ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈరోజున ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పాపాలు తొలగి పుణ్యం వస్తుందని భక్తుల విశ్వాసం. ఈరోజున స్వామి వారికి తెల్లవారుజాము నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలను జరిపించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి సతీసమేతంగా తెల్లవారుజాము నుండే ప్రత్యే క పూజలలో పాల్గొని ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొన్నారు. శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొనుటకు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్షపోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**కొత్తచెరువు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా నందు ఎపి సమగ్రశిక్ష పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మూడు సెక్టోరియల్, 5 అసిస్టెంట్ సెక్టోరియల్ మొత్తం 8 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. సెక్టోరియల్ పోస్టులు అలెస్కో-1, ప్లానింగ్ అండ్‌ఎంఐఎస్ కో-ఆర్డినేటర్-1, సిఎంఓ-1, అసిస్టెంట్ సెక్టోరియల్ క్రింద ఐఇడి కో ఆర్డినేటర్-1, ఎఎస్ఓ-2, ఎపిఓ-1, ఎఐఇసి -1 పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ నెల 26 నుండి 28వ తేది వరకు అర్హులైన డైట్ లెక్చరర్లు, ఎంఇఓలు, గెజిటెడ్ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూరి ంచిన దరఖాస్తులను 28వ తేది సాయంత్రం 05 గంటలలోపు విద్యార్హత పత్రాలతో పాటు బుక్కపట్నం పాతడైట్ కళాశాల సమగ్రశిక్ష కార్యాలయంలో అందజేయాలని కోరారు. జిల్లా వెబ్ సైట్ http://deosss.blogspot.com/ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు సత్యసాయి జిల్లాలో పని చేస్తున్న వారు మాత్రమే అర్హులన్నారు. సస్పెండ్ అయినవారు, గతంలో సమగ్ర శిక్షలో పని చేస్తూ సరెండర్ అయిన వారు అనర్హులన్నారు. డిసెంబర్ 31 నాటికి నిర్ణీత వయస్సు 51 సంవత్సరాలలోపు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలగుండ్ల

**గోరంట్ల,డిసెంబర్ 23,ప్రభాతవార్త:**



ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లి వద్ద ఏకాదశిని పురస్కరించుకోని శనివారం శ్రీ మారుమ్మ దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మొట్ట మొదట ఎడ్ల బండ్ల పోటిలను ఘనంగా నిర్వహించారు.ఏకాదశిని పురస్కరించుకోని గుమ్మయ్యగారా పల్లి వద్ద మారెమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎడ్ల పోటిలను ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ జైఆ ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోటిలలో ప్రథమ బహుమతి 40 వేలు,రెండవ బహుమతి 30 వేలు,మూడవ బహుమతి 20 వేలు,నాలుగవ బహుమతి 10వేలచోప్పున ఆలయకమిటీసభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,మాజీ ఏపి ఎన్జీఓ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,సర్పంచ్ సరోజనాగే నాయక్,మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప.మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి (సమర),పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి,పాటూరి లక్ష్మిరెడ్డి,మల్లికార్జునరెడ్డి,మిక్చర్ కృష్ణారెడ్డి,ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి

**- ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్**

**అమరాపురం.డిసెంబర్ 23,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని హేమవతి,గణేహళ్లి,కోరేవు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు.టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కాలాలని ప్రజలకు వివరించారు.ముఖ్యంగా వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే వెనుకబడి పోయిందని,ఆర్థిక వృద్ధి అనేది శూన్యంగా మారిందని పేర్కొన్నారు.దీన్ని అధిగమించాలంటే ఒక చంద్రబాబు ద్వారానే సాధ్యమని ప్రజలకు వివరించారు.అదేవిధంగా మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు మినీ మ్యానిఫెస్టో పథకాలను గ్రామ స్థాయిలో వివరించడం జరిగింది.అనంతరం తల్లికి వందనం,అడబిడ్డ విధి,ప్రత్యేకంగ రైతులకు 20 వేల ఇచ్చేటటువంటి ఒక కార్యక్రమం,నారుద్యోగ యువతి,యువకులకు ప్రతి నెల 3వేల రూపాయలు తదితర అనేక పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణామూర్తి,యూనిట్ ఇంచార్జ్ గౌడరంగప్ప,బూత్ కన్వీనర్లు శ్రీనివాసులు,నారాయణప్ప, జయరాం, రాజశేఖర్, మహిళామండలి అధ్యక్షురాలు సుజాత,సీనాయర్ టిడిపి నాయకులు మాలింగప్ప,పంచాయతీ టిడిపి అధ్యక్షులు తిప్పయ్య,మాజీ ఎంపిటిసి శివకుమార్,మాజీ టిడిపి పంచాయతీ అధ్యక్షులు శ్రీరామ్,బూత్ కన్వీనర్లు విద్యాసాగర్,పూజారి నాగరాజు,నరసింహారాజు,రాజశేఖర్ పాల్గొన్నారు.

## మందలపల్లిలో రైతు దినోత్సవం

**గుడిబండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త** : మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఎపిమాస్, ఎఫ్పీఓ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయంలో మహిళల పాత్ర ఆధునిక వ్యవసాయ విధానాలు, సాంప్రదాయ వ్యవసాయ విధానాలకు తేడాలను రైతు అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, రైతు సంఘాల ఏర్పాటు లక్ష్యం నిర్వహణ గురించి మహిళా రైతులకు అవగాహన కల్పించారు. మహిళలకు గ్రూపులు ఏర్పాటు చేసి వ్యవసాయానికి సంబంధించిన ప్రశ్నలపై పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన మహిళా రైతులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిమాస్ డైరెక్టర్ గోపాల్ రాజు, సిసి దేవరాజు, జనరల్ సిసి ఆదిల్‌పాషా ఎపిమాస్ అనీల్‌కుమార్, యానిమేటర్లు, మహిళా రైతులు హాజరయ్యారు.

## సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యపై నిర్లక్ష్యం తగదు

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి

**పుట్టపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేరే ందుకు వెంటనే వారిని చర్చలకు పిలవాలని, సత్యసాయి జిఅల్ల కేంద్రంలో పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సందర్శించి వారికి సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో కలసి సమస్యలపై చర్చించే సాంప్రదాయాన్ని గాలికి వదిలి వేసిందని, ఒకే క్యాడర్ కలిగిన ఉద్యోగులకు రకరకాలుగా వేతనాలు చెల్లిస్తూ కొత్తవిధానాలకు తెరలేపిందన్నారు. పార్ట్‌టైం పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తోందని, ఎన్నికల ముందు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులను అన్నిరకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్‌చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కందుకూరి శివ, లక్ష్మీనారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రామకృష్ణనాయక్, స్థానిక నాయకులు జనార్ధన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య విమర్శించారు. శనివారం పట్టణంలోని సాయిఆరామంలో అధ్యక్షతన జిల్లా రెండవ రైతు మహాసభ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో 60 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడ్డారని, అలాంటి రంగం పూర్తిగా సంక్షోభంలో కరుకుపోయిందన్నారు. గత పదిహేనేళ్ళుగా దేశంలో 3.5 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇందులో కవులు రైతులు ఎక్కువగా ఉన్నారని, ఆత్మహత్యల నివారణకు స్వామినాథన్ కమిటీ వేసిందని, రైతు అప్పులన్నీ రద్దు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని కమిషన్ సిఫార్సు చేసినా ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదన్నారు. కార్పోరేటర్లకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్న ప్రభుత్వం రైతులకు మాత్రం అప్పులు రద్దుచేయడం లేదని విమర్శించారు. భవిష్యత్తులో రైతులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మహదేవ్, కార్యదర్శి జె.వి.రమణ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, చలపతి, శ్రీనివాసులు, కుళ్ళాయప్ప, రైతులు పాల్గొన్నారు.

